ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 08-10-2025 పేజీలు : 9




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):


రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం హంటర్ రోడ్ లోని ఓ కన్వెన్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలి. భారతీయ జనతా పార్టీ గెలుపుకై అందరూ కృషి చేయాలని కోరారు.

మిగతా 3లో...

# గుండ్రపల్లిని కబళించిన డెంగ్యూ.. ఇద్దరు చిన్నారులు మృతి

-'విష జ్వరాలతో వణికిపోతున్న గ్రామస్తులు'

- విష జ్వరాల తాకిడి, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంపై ప్రజల ఆగ్రహం





వరంగల్ / నెక్కొండ, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):

విష జ్వరాల తాకిడితో గ్రామాలు అల్లాడిపోతున్నాయి. కొద్దీ రోజుల వ్యవధిలో డెంగ్యూ తో ఇద్దరు చిన్నారులు బలై పోయిన సంఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నప్పటికీ చలనం లేదు. అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ, మురుగు కుంటలు, నీటి నిలువలతో గ్రామాల్లో విష జ్వరాలు పెరిగిపోతున్నాయి. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామాన్ని డెంగ్యూ వ్యాధి తీవ్ర విషాదంలోకి నెట్టింది. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే డెంగ్యూ బారిన పడి ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందడం గ్రామంలో తీవ్ర భయాందోళనలను సృష్టించింది. అకాల మరణాలు విష జ్వరాల తీవ్రతను కళ్లకు కట్టాయి. అనేక మంది చిన్న పిల్లలు ఇంకా జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం ఈ విష జ్వరాలకు ప్రధాన కారణంగా మారింది.

మిగతా 4లో...



## ములుగు సమ్మక్క సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల

- ఆవిష్కరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

మిగతా 6లో...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు పూర్తిగా ఉండాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్షలోమ్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :

పక్కా ప్రణాళికతో ఈనెల 10వ తేదీ నుండి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్న లోమ్ తెలిపారు. వానాకాలం ( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబందించి డిఆర్ డిఓ – డిఆర్ డిఏ, డిసిఎస్ఓ, డిఎంఓ డి.పి.యం, డి.టి.లు, జిల్లా, మండల, గ్రామ స్థాయి సెర్ప్ సిబ్బంది...

మిగతా 5లో...



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**

**మహాముత్తారం,అక్టోబర్ 7. ప్రజాజ్యోతిః**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తనిఖీ చేశారు.దవాఖాన రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందికి ఇండికేటర్ లపై అవగాహన కల్పించారు . ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రమింగ్ అధికారులు డాక్టర్ ఉమాదేవి డాక్టర్ సందీప్ డాక్టర్ ప్రమోద్ కుమార్ డిడిఎం మధుబాబు ఎంల్ హెచ్ పి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొమురం భీమ్ 85వ వర్ధంతి



**వెంకటాపురం,అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి పెద్దలు పాయం నాగేశ్వరరావు,పశువుల సూర్యనారాయణ ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు పూనెం రామచందర్రావు,పర్సికసతీష్,చింత సోమరాజు,చింత సమ్మయ్య,కుచ్చంటి చిరంజీవి మాట్లాడుతూ..జల్ జంగిల్ జమీన్ నినాద సృష్టికర్త ఆదివాసుల హక్కుల కోసం అలుపెరగని పోరాటంచేసిన నాయకుడు కొమురం భీమ్ అని కొనియాడారు.ఆశయాల హక్కుల సాధన కోసం అమరుడైన వీరుడు కొమరం భీమ్ బాటలో నడవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు.ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్ ను రద్దు చేయాలని,5వ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించి 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలోఇర్పలక్ష్మి,సొర్లంనరసమ్మ,అట్టంఅంజలికుమారి,కనితివెంకటకృష్ణ,కుంజమహేష్,తుర్సకృష్ణబాబు,తాటిరాంబాబు,ఉండంరామచంద్రప్రసాద్,సురిటీదీపక్,తాటినాగరాజు,గట్టుపల్లిసంజయ్ఆదివాసిప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (అక్టోబర్ 07):**
తల్లిని చంపిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు పాటు వంద రూపాయల జరిమానా పడిన సంఘటన మండలంలోని కొర్కిశాల గ్రామంలో జరిగింది.ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన అప్పం రాజ్ కుమార్ అనే నిందితునికి తల్లిని చంపిన కేసులో జీవిత ఖైదుతో పాటు వంద రూపాయల జరిమానను డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు విధించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడైన రాజ్ కుమార్ తన తల్లి అప్పం సమ్మక్క తన తోడబుట్టిన తమ్ముళ్లను మంచిగా చూసుకుంటుందని తల్లిని చంపితే ఆస్తి మొత్తం తనకే వస్తుందనే ఉద్దేశంతో చాలా సార్లు కొట్టడం జరిగింది.ఆస్తి విషయాలను మనసులో పెట్టుకొని తల్లిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో గత 2024 జూలై 26 న రోకలి బండతో కొట్టి చంపే ప్రయత్నం చేశాడని తన తమ్ముడు అప్పం అశోక్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. ఎస్సై బి. అశోక్ కేసు నమోదు చేయాగ,దర్యాప్తు చేపట్టి నిందితున్ని కోర్టులో హాజరు పరచగ ప్రస్తుత చిట్యాల సి.ఐ. డి.మల్లేశ్ పరిశోధన చేసి పూర్తి ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో సాక్ష్యధారాలు పరిశీలించి, నిందితుడుకి శిక్షని ఖరారు చేసారు. ఎ.శ్రీనివాస్, పిపి, జి.వెంకన్న,ఎ ఎస్సై, లాయిజన్ అధికారి, సి హెచ్ జ్యోతి డబ్ల్యూ పి సి, రేగొండ సెషన్స్ కోర్టు సి డి ఓ సాక్షులను ప్రవేశపెట్టడంతో నేరం ఋజువుకాగా మెజిస్ట్రేట్ నిందితుడు అప్పం రాజ్ కుమార్ కు జీవిత ఖైదు తో పాటు వంద రూపాయల జరిమానా శిక్ష ఖారారు చేసారు.శిక్ష పడటానికి కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్.పి. కిరణ్ కారె,ఐ.పి.ఎస్, డిఎస్పీ సంపత్ రావు అభినందించారు.

# రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల విలేకరుల సమావేశం

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 7:**
రేగొండ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య మాట్లాడారు..కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు పార్టీపై విమర్శలు చేస్తున్న గండ్ర జ్యోతి, గండ్ర రమణారెడ్డి దంపతులు ముందుగా తాము బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత కాంగ్రెస్‌పై విమర్శలు చేయాలి" అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, గ్రామీణ రహదారులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు విజయవంతంగా అమలు చేశాం. మిగిలిన రెండు హామీలూ త్వరలోనే పూర్తి చేస్తాం" అని పేర్కొన్నారు."ధనిక రాష్ట్రమైన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని పది సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టిన ఆ పాలనతో పోలిస్తే, గండ్ర సత్తన్న చేస్తున్న



అభివృద్ధిదిశలోప్రజలుస్పష్టంగామార్పుగమనిస్తున్నారన్నారు.ప్రజలకు సమస్య వచ్చినప్పుడు 108 కంటే వేగంగా స్పందించేది సత్తన్నే" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నడిపెల్లి విజన్ రావు, ఎర్రబెల్లి రవీందర్ రావు, మేకల బిక్షపతి, మండల నాయకులు పున్నం రవి, పొనుగంటి వీరబ్రహ్మం, ఏనుగు రవీందర్ రెడ్డి, బండారి దేవేందర్, యువత అధ్యక్షుడు కోయిల క్రాంతి, సీనియర్ నాయకులు పెసరు మనోహర్ రెడ్డి, ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది

**సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 7 :**
సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నీలం శంకర్ భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా 2021-2022 అకాడమిక్ ఇయర్ లో పనిచేశారు. గత కొన్ని రోజులక్రితం పెరాలసిస్ వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మంగళవారం గోపాలపూర్ గ్రామానికి వెళ్లి నీలం శంకర్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సంఘమిత్ర ట్రస్ట్ తరపున రూ. 5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ సంఘమిత్ర ట్రస్ట్ తరపున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేద



విద్యార్థులకు, లెక్చరర్స్ కు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి సంఘమిత్ర ట్రస్ట్ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ నరేందర్, రాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ**

**- ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టిన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 7(ప్రజాజ్యోతి):**
రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నగరంలోని ఎస్వియన్ రోడ్ లో గల వెంకటేశ్వర గార్డెన్‌లో వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎసిపి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తీసుకుని పోవద్దని అన్నారు. ఆటోకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్ ఉండాలని, ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లు వాడకూడదని హెచ్చరించారు. అలాగే విధిగా డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలన్నారు. నిర్ణీత వేగంతో మాత్రమే ఆటో నడపాలి, రాంగ్ సైడ్ డ్రైవ్ చేయకూడదు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మరియు 300 మందికి పైగా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట గౌడ సంఘం అధ్యక్షుడిగా గట్టు శంకర్ గౌడ్ మూడవసారి ఎన్నిక





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గౌడ సంఘం అధ్యక్షుడిగా గట్టు శంకర్ గౌడ్ మూడవసారి ఎన్నికయ్యారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో నల్లగుంట, బూర్గుపేట,లక్ష్మీదేవిపేట గ్రామాలకు చెందిన గౌడ కులస్తుల సమక్షంలో మంగళవారం గౌడ సంఘం ఎన్నికలు రిగాయి.గట్టు శంకర్ గౌడ్ వరుసగా మూడవ సారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మెరుగు మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బుర్ర సదానందం,మామిండ్ల సంపత్,చిర్ర హరీష్,బుర్ర అశోక్,చిర్ర గణేష్,వీర గాని రమేష్,పెరుమాండ్ల విక్రమ్, కొండ తిరుపతి,కారుపోతుల చిన్న రాజు,కొండ శంకర్,జనగాం రవీందర్,కాసగాని ఓదెలు తదితరులు ఉన్నారు.

# రాయపర్తి మండలంలో జిల్లా కలెక్టర్ డా!! సత్య శారద ఆకస్మిక పర్యటన

**- నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు.**

**- ఇందిరమ్మ మోడల్ గృహాన్ని సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**రాయపర్తి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జడ్పీటీసీ /ఎంపిటిసి 2025 ఎలక్షన్ నామినేషన్ల స్వీకరణ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. అలాగే శివరాంపురం గ్రామం మహబూబాబాద్ బార్డర్ వద్ద ప్రతిపాదిత చెక్ పోస్ట్ ను పరిశీలించించి 9వ తేదీ నుండి తనిఖీలను విస్తృతంగా చేయాలని సూచించారు అలాగే రాయపర్తి రైతు వేదిక వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ గృహం సందర్శించి పనులను వెంటనే పూర్తి చేయించాలని డి ఈ ని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి రామ్ రెడ్డి, ఎంపిడిఓ కిషన్,తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ కూచన ప్రకాష్, హౌసింగ్ డీఈ మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. మంగళవారం హంటర్ రోడ్ లోని ఓ కన్వెన్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలి. భారతీయ జనతా పార్టీ గెలుపుకై అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా ఎన్నికల కన్వీనర్ అండ్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, డాక్టర్ టి రాజేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జక్కు రమేష్, వనం రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి సునీత మరియు స్థానిక సంస్థ ఎన్నికల మండల ప్రభారీలు, కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మరియు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంగెం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన న్యాలా అశోక్ యాదవ్

**సంగెం,అక్టోబర్07(ప్రజాజ్యోతి):** మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం కుల పెద్ద మనిషి గ్రామ బొట్టుదారుడు న్యాలా అశోక్ యాదవ్ మంగళవారం రోజున ఇటీవల సంగెం మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ ను మర్యాదాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క యువత పాటుపడాలని సూచించారు.




# పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ పారామెడికల్ బోర్డు హైదరాబాద్ పారా మెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైందని, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం ములుగు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.స్వర్ణకుమారితెలిపారు. ఇంటర్మీడియట్ఉత్తీర్ణులైనవిద్యార్థినీవిద్యార్థులు20252026)విద్యాసంవత్సరానికిపారామెడికల్ డిఎంఎల్ టి, డిఎంఎస్ఓటిటి కోర్సుల్లో చేరుటకు అర్హులైన విద్యార్థులు(ఇంటర్మీడియట్ బైపిసి,ఎంపిసి ఉత్తీర్ణులైన విద్యార్థులు)ఈనెల28నసాయంత్రం5గంటలలోపుములుగుజిల్లాప్రభుత్వవైద్యకళాశాలలోదరఖాస్తుచేసుకోవచ్చన్నారు. దరఖాస్తు రుసుము రూ.ఒక వంద రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.స్వర్ణ కుమారి తెలిపారు. ఈ అవకాశం ములుగు జిల్లా కేంద్రంలోని వైద్యకళాశాలలో అందుబాటులో ఉందని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆరెస్ సిటీస్ ఫోరం- 2025 సదస్సుకు మేయర్

**- న్యూ ఢిల్లీలో రెండు రోజుల పాటు జరుగనున్న సదస్సు**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 7(ప్రజాజ్యోతి):**ఆరెస్ సిటీస్ ఫోరం- 2025 సదస్సులో పాల్గొనడానికి నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం నగరం నుండి న్యూ ఢిల్లీకు బయలు దేరి వెళ్లారు. ఈనెల 8,9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో ఐసిఎల్ఈఐ సౌత్ ఆసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ఐయుఏ)సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ హితమే ప్రధాన ఎజెండాగా అంతర్జాతీయ స్థాయిలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం న్యూ ఢిల్లీ లోని ది లలిత్ ప్రాంతంలో జరుగనుంది. ఇట్టి సదస్సుకు నగరం తరపున మేయర్ సుధారాణి ప్రాతినిధ్యం వహించనున్నారు. “భారత్ నుండి బెలెం వరకు ఆలోచనల అమలు” అనే శీర్షికతో నిర్వహించే ఈ సదస్సులో స్థానిక సంస్థలలో పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం గ్లోబల్ సౌత్ నుండి పరిష్కారాలను కనుగొనడం సలహాలు స్వీకరించడమే ప్రధాన ఉద్దేశ్యంగా సమావేశం కొనసాగనుంది.

# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**(ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (అక్టోబర్ 07):** మండల కేంద్రంతో పాటు మండలంలోని మెట్టుపల్లి, పిడిసిల్ల గ్రామంలో మంగళవారం వరంగల్ మాజీ జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ నాయకుల బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగటానికి కాంగ్రెస్ నాయకులు వచ్చినప్పుడు గట్టిగ నిలదీయాలన్నారు. ఆనాడు ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందన్నారు. కనీసం యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్యమంత్రి అని ప్రజలు అంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు పెట్టాలంటే బయపడుతున్నారనితెలిపారు. ఈకార్యక్రమంలో జోరుక సదయ్య,గుడిమల్ల రమేష్, దేవునూరి కుమారస్వామి, జగ్గారావు ,చెక్క శ్రీధర్, అరికాంతపు అన్నారెడ్డి , పొల్సాని శ్రీను ,శనిగరపు శ్రీను , కార్తీక్, బత్తిని నరహరి, ఎర్రబాటి మహేందర్ , రాజేందర్, బిక్షపతి , మంగళపల్లి సాంబయ్య, వనం రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంవత్సరం నుండి అంధకారంలో ఉన్న కల్లెడ కాలనీవాసులు

**- గ్రామ పంచాయతీ కార్యదర్శి, అధికారులు వీధిలైట్లను పట్టించుకోని వైనం- గ్రామంలో ప్రజాసేవకై ముందుకు వచ్చిన యువత**





**పర్వతగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం ఎస్సీ కాలనీలో పలుచోట్ల గత సంవత్సరం నుండి వీధిలైట్లు రాక కాలనీలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, గ్రామంలో ప్రభుత్వ నిధులు సరిపడ లేక సరైన సౌకర్యాలు కొనసాగించలేకపోతున్నారు ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో గ్రామ కాలనీలో యువకులు జిల్లా ప్రవీణ్ , వేల్పు కొండ ప్రవీణ్, నక్క వెంకటేష్, వేల్పు కొండ ప్రశాంత్, జిల్లా శేషి కుమార్ చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం అందించాలనే ఆలోచనలతో వారి సొంత డబ్బుతో వీధిలైట్లను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి విషయంలో ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని తీర్చేఆలోచనతోఆలోచనలతో ముందుకు రావడం జరిగింది అన్నారు. గ్రామానికి ఎవరో వచ్చి ఏదో చేస్తారు అన్న ఆలోచనతో ఎదురు చూడడం కన్నా మన పక్కనుండే పరిసరాలను మనం బాగు చేసుకోవడం మంచిది అనే అభిప్రాయంతో యువకులు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు కల్లెడ గ్రామం పై దృష్టిసారించాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు.

# పక్షవాతం వచ్చి మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి నుండి భూమి రిజిస్ట్రేషన్ చేపించుకున్న హోంగార్డ్

**- తమ భూమి తమకు ఇప్పించాలని,పట్టా చేపించి ఇవ్వాలని బాధితుల ఆవేదన**


**- భూ కబ్జాకు పాల్పడిన హోంగార్డుపై చర్యలు తీసుకోవాలి**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 7:** రేగొండ మండలం పెద్దంపల్లి గ్రామంలో పక్షవాతం వచ్చిన వ్యక్తి దగ్గర నుండి పట్టా చేయించుకుని భూ కబ్జా చేసిన హోంగార్డుపైచర్యలు తీసుకోవాలి.రేగొండ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన దాట్ల ఐలయ్య హనుమకొండలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు.అదే గ్రామానికి చెందిన నవీండ్ల శంకర్ అనే వ్యక్తి పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురయ్యాడు.మతిస్థిమితం లేక ఇబ్బందులు పడుతున్నాడు.ఇదే అదునుగా భావించిన హోంగార్డ్ ఐలయ్య శంకర్ పేరు మీద ఉన్న భూ పట్టాను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించుకున్నాడు.తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామంలో పెద్ద మనుషులు చెప్పిన,శంకర్ కుటుంబ సభ్యులు కాళ్లు ఏళ్ళు మొక్కిన వినకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు తెలిపారు.పట్టా చేపించకుండా అమాయకులైన శంకర్ కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ భూమి తమకు పట్టా చేపించి ఇవ్వాలని శంకర్ భార్య విజ్ఞప్తి చేస్తుంది.నవీండ్ల శంకర్ కు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా అతను మంచానికే పరిమితమయ్యాడు.భూమిని అమ్ముకొని శంకర్ ఆరోగ్యాన్ని బాగు చేయాలని చూస్తున్నప్పటికీ పట్టా లేకపోవడంతో ఎవరు కొనడం లేదని శంకర్ భార్య ఆవేదన వ్యక్తం చేస్తుంది.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,రెవెన్యూ అధికారులు,పోలీసులు స్పందించి హోంగార్డు పై చర్యలు తీసుకొని,మతిస్థిమితం లేని శంకర్ భూమిని వారి కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ చేపించి ఇయ్యాలని బాధితులు కోరుతున్నారు.

# గుండ్రపల్లిని కబళించిన డెంగ్యూ.. ఇద్దరు చిన్నారులు మృతి

**-'విష జ్వరాలతో వణికిపోతున్న గ్రామస్తులు' - విష జ్వరాల తాకిడి, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంపై ప్రజల ఆగ్రహం**





**వరంగల్ / నెక్కొండ, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** విష జ్వరాల తాకిడితో గ్రామాలు అల్లాడిపోతున్నాయి. కొద్దీ రోజుల వ్యవధిలో డెంగ్యూ తో ఇద్దరు చిన్నారులు బలై పోయిన సంఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నప్పటికీ చలనం లేదు. అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ, మురుగు కుంటలు, నీటి నిలువలతో గ్రామాల్లో విష జ్వరాలు పెరిగిపోతున్నాయి. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామాన్ని డెంగ్యూ వ్యాధి తీవ్ర విషాదంలోకి నెట్టింది. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే డెంగ్యూ బారిన పడి ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందడం గ్రామంలో తీవ్ర భయాందోళనలను సృష్టించింది. అకాల మరణాలు విష జ్వరాల తీవ్రతను కళ్లకు కట్టాయి. అనేక మంది చిన్న పిల్లలు ఇంకా జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం ఈ విష జ్వరాలకు ప్రధాన కారణంగా మారింది. ప్రధానంగా, డ్రైనేజి వ్యవస్థ పరిశుభ్రత సరిగాలేకపోవడం వల్ల మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి, దోమలకు ఆవాసంగా మారింది. ఈ అపరిశుభ్ర వాతావరణమే డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వేగంగా వ్యాపించడానికి కారణమవుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామంలో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. విష జ్వరాలు ప్రబలుతున్నా, వాటి నివారణకు అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. చాలా కాలంగా డ్రైనేజి కాలువల్లో పూడిక పేరుకుపోయి ఉన్నా, వాటిని శుభ్రం చేయడానికి స్థానిక పట్టించుకునే నాథుడు లేక పోవడం దారుణమని కొన్ని వాడవలకు కనీసం మనుషులు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉన్న బురద దారులు ఉండడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు. దోమల నివారణకు చేపట్టాల్సిన ఫాగింగ్, ఆయిల్ స్ప్రేయింగ్ వంటి చర్యలు కూడా మొక్కుబడిగా కూడా జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేదరికం ప్రాణాపాయంవిష జ్వరాల బారిన పడిన పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన మందులు, చికిత్స అందక, దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని పేద కుటుంబాలు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మరణాలు పేద కుటుంబాలకు తీరని లోటు. చిన్న పిల్లల వైద్య ఖర్చుల కోసం ఇప్పటికే అనేక కుటుంబాలు అప్పుల పాలయ్యాయి. విష జ్వరాలు ఒకవైపు ప్రాణాలను బలిగొంటుంటే, మరోవైపు కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని గుండ్రపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దోపిడీ చేసి దోచుకున్నారు

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి(అక్టోబర్ 07):**తెలంగాణ రాష్ట్రాన్ని గత బి అర్ ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం డి రఫీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు దోపిడీ చేసి 8 లక్షల కోట్ల రూపాయలు దిగమింగి మళ్లీ ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్నదని మాయమాటలు దొంగ మాటలు చెబుతూ మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి, బి అర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రజలలో తిరుగుతూ విష ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పరిపాలించిన కెసిఆర్ ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకపోవడంతో ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని, ఇంటికో ఉద్యోగం, అందరికి దళిత బందు ఇస్తానని , రేషన్ కార్డులు,రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ,మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చక ఈ ప్రజల సొమ్మును ఏడు లక్షల కోట్లను దిగమింగి అప్పును అప్పుజెప్పి పోతే అట్టి అప్పులకు ప్రతి నెల వడ్డీ కడుతూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలన్నింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం,ఏకకాలంలో రెండు లక్షలు మాఫీ చేసి,సన్న బియ్యం ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇస్తూ, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ, ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్లు ఉచిత కరెంటు ,అందిస్తూ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ ఫీజు రియంబర్స్మెంట్ , అందిస్తూ భూభారతిని తీసుకువచ్చి భూ సమస్యలను తక్షణ పరిష్కారం చేస్తూ, నిరుద్యోగులకు 78,000 ఉద్యోగాలను అందించి, ఎన్నో పథకాలనందిస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ రాష్ట్రంలో పేద వర్గాలను బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిర్విరామంగా రోజుకి 18 గంటలు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీరుస్తూ ప్రజల్లో ఉంటున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని రెండు సంవత్సరాలకు ఈరోజు ప్రజలు గుర్తుకొచ్చి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్నదని మాయ మాటలు చెబుతూ తిరుగుతున్నారని మాయమాటలు చెప్పి స్థానిక సంస్థల్లో ఉనికిని కాపాడుకోవడానికి మీరు ఎన్ని చెప్పినా ఈ రాష్ట్ర ప్రజలకు రానున్న మూడు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంమన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తక్కల పల్లి రాజు, పోలునేని లింగారావు, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజ్ రమేష్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ అన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపుకలెక్టర్(రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ న మాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేందర్ జీ మాట్లాడుతూ..ఈనెల 5 నుండి మొదలైన సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా ఈనెల 12 వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్,మండలకేంద్రాల్లోనిర్వహించాలని,ఆచట్టంపైఅధికారులకుఅవగాహనకల్పించాలనిఅన్నారు.ఈకార్యక్రమంలోజిల్లాస్థాయిఅధికారులు,పిఐఓలు,ఎపిఐఓలు,ట్రైనర్ హమీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు

# కోలపాక బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 7:**
రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోలెపాక బిక్షపతి ఆధ్వర్యంలో హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూరేగొండ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని చెప్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తమ వెంట ఉండి రేగొండ మెయిన్ రోడ్డు మరియు రావులపల్లి ల్లో ప్రజలను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ జీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కొడవటంచ ఆలయ మాజీ చైర్మన్ మాధడి కరుణాకర్



రెడ్డి,సీనియార్ నాయకులు పగడాల ఐలయ్య, రమణయ్య,మేకల ఐలయ్య,మాజీ ఉపసర్పంచి దుంపేటి పోషలు, బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షులు మేకల రాజు, కళ్లెం రవి, బుచ్చిరెడ్డి, చల్ల అశోకు,పాలకుర్తి శ్రీను,రేగొండ సీనియర్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రకర్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, ఏనుగు లింగారెడ్డి,పెద్దంపల్లి మాజీసర్పంచ్ పసుల రత్నాకర్, మైస సృజన్,యూత్ నాయకులు తడక శ్రీకాంత్, రేగొండ టౌన్ యూత్ అధ్యక్షుడు మాడగాని నరేష్, కేటీఆర్ సేన అధ్యక్షులు ఎడ్ల అనుషరెడ్డి,ఎడ్ల గణేష్ రెడ్డి, గజ్జెల రమ కృష్ణ,మైస గణపతి, గడ్డం టీంకు, మైస జగదీశ్, గజ్జెల రాకష్,రొంటాల ప్రశాంత్, కిరణ్,నర్ర విజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల అక్టోబర్ 7 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బోనగిరి తిరుపతి తండ్రి బోనగిరి రాజయ్య, ఇటీవలమరణించగా. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి మండలం ముఖ్య నాయకుల సహకారంతో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే దుబ్యాల గ్రామానికి చెందిన గుండెబోయిన కనకమ్మ మరణించగా వారి కుటుంబాన్ని మరియు బిల్లకంటి సుగుణమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. ఈ కార్యక్రమంలో,బ్లాక్ ఉపాధ్యక్షుడు నాంపెల్లివీరేశం,మండలఉపాధ్యక్షులు మాదం కొమురయ్య,మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,సీనియర్నాయకులుతోట గట్టయ. కత్తి సంపత్. దొంతుల శ్రీనివాస్,పోలుదాసరి



రాజేశం,సంగిరవి,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,గ్రామశాఖ అధ్యక్షులు బిక్కినేని సంపత్ రావు,అల్లంఓదెలు. గొల్లపల్లి వెంకటేశ్వర్లు,జెల్లవెంకటేష్. మండలనాయకులువంగకుమారస్వామి,వంగప్రభాకర్,శెనిగరపు. రామస్వామి. ఖాదర్. యూత్కాంగ్రెస్ నాయకులుబొల్లేపెల్లి శ్రీకాంత్,నగరం శివ,ఆరుముల్ల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు పూర్తిగా ఉండాలి

### -అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్న లోమ్




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
పక్కా ప్రణాళికతో ఈనెల 10వ తేదీ నుండి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్న లోమ్ తెలిపారు. వానాకాలం ( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబందించి డిఆర్ డిఓ - డిఆర్ డిఏ, డిసిఎస్ఓ, డిఎంఓ డి.పి.యం, డి.టి.లు, జిల్లా, మండల, గ్రామ స్థాయి సెర్ప్ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల కమిటి సభ్యులతో మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్న లోమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్నలోమ్ మాట్లాడుతూ ప్రతి కేంద్రం లో కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, టార్పాలిన్ లు ఏర్పాటు చేసుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోలు చేపట్టాలని అదేశించారు. ఖరీఫ్ 2025-26 సంవత్సరం కి సంబందించి జిల్లాలో 2,13,978 ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందని 5,43,057 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా 2,05,057 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. సన్న రకం కి మద్దతు ధర 2389 రూపాయలు కాగా, బోనస్ గా కింటల్ కి 500 రూపాయలు, అలాగే దొడ్డు రకం కి 2369 రూపాయల మద్దతు ధర ఉందన్నారు.

## ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను పంచిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 7:**
ఈ రోజు కొత్తపల్లి గోరి మండలంలోని విజ్జయపల్లి గ్రామంలో కాంగ్రెస్



పార్టీ బాకీ కార్డును ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఓటు అంటూ వచ్చే వారికీ బాకీ కార్డు చూపి వీటి సంగతేంటి అంటూ ప్రశ్నించాలని కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు. వారి వెంట కొత్తపల్లి గోరి మండలంలోని విజ్జయపల్లె బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పులకుప్పగా

# మార్చిన ఘనత బిఆర్ఎస్ దే

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల అక్టోబర్ 7 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని రామకృష్ణాపూర్(టీ), కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కౌడగాని నవీన్,టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఖా డోఖా కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోటగిరిసతీష్గౌడ్. పాల్గొన్నారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ,రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం,నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబం ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా ప్రజా సంపాదనదోచుకున్నారు. పదెల్ల పాలనలో రాష్ట్ర సంక్షేమాన్ని మరిచి ప్రకృతి సంపదను,ప్రజా సంపదను అందిన కాడికి దోచుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు చిత్తుగాఓడిస్తే,బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులకు వడ్డీలనుకడుతూ,మరో పక్క ప్రజాసంక్షేమాన్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకి ఇచ్చి అమలు చేయకుండా మరచిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి వివరించారు. అలాగేఈ రెండేళ్లు ప్రజలకు దూరంగా ఉంటూ,ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో ప్రజల ఓట్ల కోసం బాకీ కార్డులు పంచుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లారా పది సంవత్సరాల పరిపాలనలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో అది మీకు తెలుసు,ప్రజలకు తెలుసుఅన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మాటలు నమ్మి వారి మాయలో పడకండి అని మండల ప్రజలకు కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పరిధి ఇన్చార్జిలు,మాజీ ప్రజా ప్రతినిధులు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మండల కమిటీ నాయకులు,జిల్లాకమిటీనాయకులు,యువజనకాంగ్రెస్నాయకులు,తదితర ులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పత్తి రైతులకు తీవ్ర నష్టం

**తరిగొప్పుల అక్టోబర్ 7 ప్రజాజ్యోతి :**






గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి రైతుల ఆశలకు నిరాశ ఏర్పడింది అరుగాలం కష్ట పండించిన పంటకు భారీ నష్టం జరిగింది. ఇవాళ రేపో పత్తి చేతికొచ్చే సమయం లో అకాలంగా వర్షాలు కురువడం తో పత్తి మోలుకలు రావడం దిక్కుతోచని స్థితి లో ఉన్నారు రైతులకు తీవ్ర ఆందోళన కలిగించింది. కష్టపడి పండిం చిన పంట చేతికి వచ్చే సమయానికే నష్టపోవడంతో రైతులు నిరాశలో మునిగిపోయారు. ఈ పరిస్థితిలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపరిహారం సాయం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికలకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో 12 మండలాలలోని 12 జడ్పీటీసీ స్థానాలకు, 134 ఎంపిటీసీ ఎన్నికల సిబ్బంది ఎంపిక సందర్భంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను సంబంధిత జడ్పి అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు గాను పి.ఓ.లుగా 940, ఏ.పి.ఓ.లుగా 940, పోలింగ్ అధికారులుగా 2373 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణపై మండల కేంద్రాలలో ఈ నెల 10 వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో జడ్పి సి.ఈ.ఓ. మాధురీ షా, డిప్యుటీ సి.ఈ.ఓ. సరిత, డి.పి.ఓ. స్వరూప, డి.ఎల్.పి.ఓ. వెంకటరెడ్డి, ఈడీఎం గౌతమ్, మాస్టర్ ట్రైనీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సమ్మక్క సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల

## - ఆవిష్కరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

"ज्ञानं परमं ध्येयम्"
SAMMAKKA SARAKKA
CENTRAL TRIBAL UNIVERSITY



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఉన్న సమ్మక్క సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా మంగళవారం విడుదలైంది. ఇద్దరు వీర వనితలు, ఆదివాసుల ఆరాధ్య దేవతల ఆశయాలకు అనుగుణంగా, వారిపేరును ఈయూనివర్సిటీ కి పెట్టారు.ఆ పేరుకు సార్థకత తీసుకొచ్చేలా వారి ఆశయాలకనుగుణంగా ఈ యూనివర్సిటీ పనిచేయాలనే ఉద్దేశంతో ఈలోగోను రూపొందించాం.లోగో బ్యాక్ గ్రౌండ్ కోసం స్త్రీలు పవిత్రంగా భావించే పసుపు రంగును ఎంచుకున్నారు.లోగో కింది భాగంలో సమ్మక్క,సారలమ్మ ప్రతి రూపాలైన గద్దెలను పొందుపరచడం చాలా బాగుంది.ఈ యూనివర్సిటీ లోని విద్యార్థులు,సిబ్బందిని వారిద్దరూ కంటికి రెప్పలా కాపాడుతామంటూ భరోసా ఇస్తున్నట్టుగా ఉన్నారు.లోగో మధ్యలో ఉన్న ఎర్రటి సూర్యుడి ప్రతిబింబం సమ్మక్క నుదిటిపై ఉన్న కుంకుమ బొట్టులా ఉండి.. ఆమె ఆశీస్సులు అందిస్తున్నట్లు ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తున్నట్టు కనిపిస్తోంది.ఆదివాసుల జీవనవిధానంలోవస్త్రధారణలో భాగమై,సౌందర్యానికి ప్రతీకైన నెమలి పింఛాన్ని లోగో కోసం ఎంచుకున్నాం. ఇవన్నీ కలగలిపి ఈ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు శక్తిని ప్రసాదిస్తున్నట్టుగా కనిపిస్తున్నాయి.ఇరువైపులా కొమ్ములతో తయారు చేసినట్టు ఉన్న కిరీటం.. గిరిజనుల సాంస్కృతిక వైభవాన్ని,ధీరత్వాన్ని ప్రతి ఫలించేలా ఉన్నాయి. మొత్తానికి ఈలోగో చాలా ప్రత్యేకంగా చూడగానే ఆకట్టుకునేలా ఉంది. సాంస్కృతిక వైభవాన్ని ప్రతి బింబించడంతోపాటు,గిరిజన వారసత్వాన్ని తరతరాలకు అందించే మార్గదర్శిగా నిలుస్తుంది.లోగోపై ఉన్న పదాలు,శ్లోకం(మోటో)వాటి అర్థాలు చాలా నచ్చాయి. తెలంగాణలోని ప్రధాన ట్రైబల్ కమ్యూనిటీ అయిన కోయ,బంజారా,గోండుల భాషల నుండి మూడు పదాలను తీసుకున్నాం.కోయ పదమైన దమ్..దీని అర్థం విద్య బంజారా పదమైన జనన్..దీని అర్థం వివేకం. గోండు పదమైన సుద రన్.. దీని అర్థం అభివృద్ధి.రెండవ భాగం సంస్కృతంలోని శ్లోకం..జ్ఞానం పరమమ్ ధ్యేయం అంటే జ్ఞానం సంపాదించడమే జీవిత అసలైన లక్ష్యం. విద్య ద్వారా జ్ఞానం,వివేకం సంపాదించుకుని తద్వారా సమగ్ర అభివృద్ధిచెందాలన్నదే వీటి వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్, ఓఎస్డీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సీజేఐపై దాడిని సిపిఐ, సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నాయి

## -సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి/అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై విచారణ సమయంలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన న్యాయవాది బూటు విసిరి దాడి చేసిన ఘటనను కమ్యూనిస్టు పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్‌లతో కలిసి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి మాట్లాడారు.కుమారస్వామి మాట్లాడుతూ ఖజురహోలోని ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహ పునప్రతిష్ఠపై దాఖలైన కేసును సీజేఐ గవాయి తిరస్కరించడంతో, భరించలేని హిందుత్వ శక్తులు రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తున్నాయని అన్నారు. ఈ దాడి కేవలం వ్యక్తిగతంగా కాదు, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, న్యాయసూత్రాలపై దాడిగా పరిగణించాలన్నారు.విష్ణుమూర్తి విగ్రహ పునప్రతిష్ఠ వ్యవహారం పూర్తిగా ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిధిలోని అంశం అని సీజేఐ స్పష్టం చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఈ దాడి జరగడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సనాతన ధర్మంపేరుతోఇలాంటిదాడులుమరింతజరుగుతాయని,సామాజిక విద్వేషాలురెచ్చగొట్టేప్రయత్నాలుముమ్మరమవుతాయని హెచ్చరించారు.ప్రజలు, ముఖ్యంగా బహుజన వర్గాలు, అప్రమత్తంగా ఉండి మత ఉన్మాదాన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకుడు కోలా లింగయ్య, తెలంగాణ రైతు సంఘం మండల నాయకుడు గంగారపు లింగయ్య పాల్గొన్నారు.

# శివాజీ నగర్ మల్లంపల్లినుండి బిఆర్ఎస్ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## - కండువా కప్పి ఆహ్వానించిన గ్రంథాలయ చైర్మన్

## - మారిజోడు రాంబాబు

**రఘునాథపల్లి, అక్టోబర్ 7 ( ప్రజాజ్యోతి ):** రఘునాథపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షత శివాజీ నగర్ మల్లంపల్లి గ్రామాల నుండి 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి ఈరోజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మారుజోడు రాంబాబు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి వారిని కాంగ్రెస్ కండువాపు కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన మాజీ సర్పంచికి డాక్టర్ రాజయ్య మాయమాటలు చెప్పి పార్టీ టికెట్ ఇస్తామని బిఆర్ఎస్ లోకి మళ్లీ తీసుకోవడం జరిగింది ఆయన ఒక్కరు కాంగ్రెస్ పార్టీని విడితే ఆయన మీద విరక్తితో ఆ గ్రామాలనుండి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందని తెలిపారు.డాక్టర్ రాజయ్య మండలంలో ఏ పర్యటన చేసిన గ్రామాలలో ఏ ఒక్కరు కూడా స్వాగతం పలకడం లేదని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీ మరలా ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తే వందమంది చొప్పున ఒకరికి వందమంది చొప్పున కాంగ్రెస్ లోకి తీసుకొని మండలంలో బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాజయ్య ఏ పర్యటన చేసిన గ్రామాలలో అభివృద్ధి లేదని పాత చింతకాయ పచ్చడి లాగా ప్రగల్భాలు పడుతున్నారని అదేవిధంగా కడియం శ్రీహరి గ్రామ గ్రామానా చేసినటువంటి అభివృద్ధి మేము చూపెట్టడానికి వస్తాము మీరు ఏ గ్రామం ఎంచుకుంటారో చెప్పండి అనిబీ మీరు ఉప ఎలక్షన్స్ వస్తుందని గాల్లో మేడలు కడుతున్నారు కానీ నీకు టికెట్ కూడా రాదని హెచ్చరించారు ఈ విధంగా మరొక్కసారి మాట్లాడితే ఎర్రగడ్డ హస్పటల్ కు పంపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామాల బుచ్చయ్య పోకల శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ బాష్మియా, తోటకూరి రమేష్, జిల్లా నాయకులు గాద మహేందర్ రెడ్డి, మండల నాయకులు కొలిపాక మల్లేష్, యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్, కదారి రవి, గడ్డమీది కిరణ్ గౌడ్, వడ్లకొండ శివప్రసాద్, బొమ్మనభరత్, రొయ్యల భాస్కర్ కాంగ్రెస్ పార్టీలో చేరినవారు.మల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కృష్ణ కాంత్ మాజీ వార్డ్ మెంబర్లు తాళ్లపల్లి ప్రభాకర్ గంగాధర్ సలీమ్. గుర్రం బాబు తాళ్లపల్లి ప్రశాంత్ దిలీప్ సుమన్ కోటయ్య జయకర్ అరుణ్ వెంకటేష్ ప్రమోద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# గీసుగొండ నూతన సీఐని కలిసిన 15వ డివిజన్ బిజెపి నాయకులు

**సంగెం(గీసుగొండ),అక్టోబర్07(ప్రజాజ్యోతి):** గీసుగొండ మండలానికి సిఐగా నూతనంగా వచ్చిన విశ్వేశ్వర్ ను,మంగళవారం రోజున గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ బిజెపి అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్,ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఆదేపు రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్,సొసైటీ డైరెక్టర్ లెంకలపెల్లి స్వామి,డివిజన్ ప్రధాన కార్యదర్శులు రాదారపు మల్లికార్జున్,గుండెబోయిన రంజిత్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బందెల రేణుక,డివిజన్ నాయకులు రామన్న,కందులరవికిరణ్‌గబ్బెటశ్రీనివాస్,బండారిసదానందం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జడ్పీటీసీ బరిలో రావాక అశ్విని ప్రశాంత్

**రాయపర్తి,అక్టోబర్ 7, ప్రజా జ్యోతిః**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రేపల్లి గ్రామానికి చెందిన రాపాక అశ్విని ప్రశాంత్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి గా బరిలో నిలువనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెడ్పిటిసి అభ్యర్థిగా రాపాక అశ్వినిప్రశాంత్ తమకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన రాపాక ప్రశాంత్ బాల్యం నుండి స్వయం సేవక్ గా ఉంటూ, 2009 నుండి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీలో పలు బాధ్యతలు నిర్వర్తించి, మండల బీజేవైఎం అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పని చేశారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆదర్శ మూర్తి అయిన రాముడు మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఇంటి పైన దాడి కేసులో జైలు పాలయ్యారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులో 42 రోజులు జైలు శిక్ష అనుభవించారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బాధ్యతగా వెళ్లి ప్రచారం చేశారు.తమ పైన రాష్ట్ర, జిల్లా నాయకత్వం నమ్మకముంచి జెడ్పిటిసి టికెట్ ఇస్తే రాయపర్తి మండల కేంద్రములో బీజేపీ జెండా ఎగురవేస్తా అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జల్ జంగిల్ జమీన్‌కు ప్రతీక కొమురం భీం

**- ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మహాముత్తారం,అక్టోబర్ 7. ప్రజాజ్యోతిః**

ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కొమురంభీం వర్ధంతి సందర్భంగా కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901లో గోండు కుటుంబంలో జన్మించిన కొమురంభీం తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజనోద్యమ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.కొండ కోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినాదిస్తూ 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నమయ్యాడని ఆయన పోరాటస్ఫూర్తి ఆదర్శమని కొనియాడారు.ఆయన వెంట రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిఎస్పీ పార్టీ సిద్ధం

**- బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**రాబోయే స్థానిక ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని,బిఎస్పీ పార్టీ ఏనుగు గుర్తు మీదనే పోటీ చేస్తామని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజ శేఖర్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన ప్రజలైన బిసి,ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలు ఓటు అనే ఆయుదాన్ని అమ్ముకోకుండా సరైన విధంగా ఓటు వేయాలని అన్నారు.ప్రజలకు అగ్రకుల పార్టీల మీద నమ్మకం పోయిందని,అగ్రకుల పార్టీలు ఎన్ని వచ్చిన మా బ్రతుకులు మారవని ప్రజలు గ్రహించారు అని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)ని గెలిపించే విధంగా ప్రజలతో మమేకమై వారిని ఓటు చైతన్యం తెస్తామని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పీ అభ్యర్థులను త్వరలో ప్రకటించి బరిలో నిలుస్తామని పేర్కొన్నారు.




## ప్రజాజ్యోతి పత్రికలో ప్రత్యేక కథనంపై స్పందించిన విద్యుత్ శాఖ




సోమవారం 6-10-2025 ప్రజాజ్యోతి

చెట్లలో ఇరుక్కున్న విద్యుత్ తీగలు ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

గ్రామస్థుల ఆందోళన,విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 5ః

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 7ః**

రేగొండ మండలం లోని పలు గ్రామాలలో విద్యుత్ తీగలు చెట్ల మధ్యలో నుంచి వెళ్తూ ప్రమాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న కారణంగా ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురించిన ప్రత్యేక కథనం విద్యుత్ శాఖ అధికారులలో చలనం కలిగించింది.వివరాల్లోకి వెళితే రేగొండ మండలం రావులపల్లి గ్రామంలో వివిధ చోట్లలో ప్రజల ప్రాణాలకు అపాయంగా ఉన్నటువంటి విద్యుత్ తీగలకు అనుకొని ఉన్నటువంటి చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది ఈరోజు తొలగించారు.ఎన్నో రోజుల నుంచి వేధిస్తున్న సమస్యను ఒకే కథనంతో వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజా జ్యోతి పత్రికకు గ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే ప్రజల సమస్యలపై అనునిత్యం కథనాలను ప్రచురిస్తూ ప్రజా ఆదరణ మరింత పెంపొందించుకోవాలని వారు ప్రజాజ్యోతి పత్రికను ఆశీర్వదించారు.

## ఎస్సై వంశీకృష్ణను కలిసిన ఏమార్పిఎస్ వీహెచ్పిఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు

**సంగెం,అక్టోబర్07(ప్రజాజ్యోతి):**

మండలానికి నూతనంగా ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వంశీ కృష్ణ ను మంగళవారం రోజున ఏమార్పిఎస్ వీహెచ్పిఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ..మీ సేవలు మండలంలోని చిరస్మరణీయంగా ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఏమార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఛాతల్లా రమేష్ మాదిగ,వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి సంగెం మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ,ఏమార్పిఎస్ మండల అధ్యక్షుడు దామెర కిషోర్ మాదిగ,విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు మామిడాల రవీందర్,చిర్ర బాబు మాజీ మండల అధ్యక్షులు,మామిడాల రవీందర్ మాదిగ సంగెం మండల కార్యదర్శి,దామెరుప్పలవెంకటేశ్వర్లుమండలనాయకులు,మామిడాల అభిలాష్ మాదిగ నల్లబెల్లి గ్రామ అధ్యక్షులు,చిర్ర గణేష్ మాదిగ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్యానికి కండిషన్ లో ఉన్న వాహనాలనే వినియోగించాలి

**జనగామజిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**

కండిషన్ లో ఉన్న వాహనాలనే మున్సిపాలిటీలో పారిశుధ్యనికి వినియోగించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పారిశుద్ధ్య వాహనాల పనితీరును పరిశీలించారు. వాహనాలను వాటి వినియోగాన్ని సెక్షన్ల వారీగా నిర్వహణ పనులను పరిశీలించారు. ప్రస్తుత వాహనాల కండిషన్ ఎలావుందీ, వాటి నిర్వహణకు చేస్తున్న ఖర్చు ను అడిగితెలుసుకున్నారు. మున్సిపాలిటీ లో ప్రస్తుతం 22 వాహనాలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, ఇంకనూ 3 ట్రాక్టర్లు, 5 ఆటో ట్రాలీలు ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని, మున్సిపల్ కమిషనర్ అదనపు కలెక్టర్ దృష్టికి తేగా ప్రస్తుతం పనిచేస్తున్న వాహనాల కండిషన్ పై ముందుగా నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్ టి ఓ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరి ప్రత్తి పంటలలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల తెలియజేసిన


**-మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో ఐలయ్య**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 07ః**

గణపురం మండలంలోవరి ప్రత్తి పంట క్షేత్రములు సందర్శించిన తరువాత వరిలో రసం పీల్చు పురుగులు , కాండం కుళ్ళు తెగుళ్ల వేరు కుళ్ళుతెగుళ్లు, ఆకు మాడు తెగుళ్లు ప్రత్తి పంటలో ఆకు మాడు తెగుళ్లు గుర్తించడం జరిగింది వరిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఇతిప్రోలే ం పైమెట్రోజినే ఎకరాకు 170 జిఆర్ పిచికారీ చేయవలెను వేరు కుళ్ళు నివారణకు కాసుగామైసిన్ంత్లోజామిదే 2.5 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలెను వరిలో కాండం కుళ్ళు తెగులు నివారణకు హేక్సకనాజోలు 2 ఎంఎల్ లీటర్ నీటికి లేదా, అజ్క్సాస్ట్రోబిన్ 300 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలెను వరి లో ఆకు మాడు తెగులు నివారణకు కాపర్ హైడ్రోక్సిడె 3 జి ఆర్ లీటర్ నీటికిం ప్లాంటోమైసిన్ 0.5 జి ఆర్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలెను ప్రత్తి లో ఆకు మాడు తెగులు నివారణకు కాపర్ ఆక్సిజన్ క్లోరైడ్ 3జి ఆర్ లీటర్ నీటికి లేదా ప్రొపైకానాజోలు 1 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసినివారించవచ్చు అలాగే వరి లో ఎక్కువ యూరియా వేయడం తగ్గించడం నేలను ఆరబెట్టడం వలన పైన పేర్కొన్న తెగుళ్లను అరికట్టవచ్చును అని వ్యవసాయ అధికారి ఐలయ్య తెలియచేయడం జరిగింది.



# బిజెపి పార్టీలో చేరికలు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 07:**
భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయం లో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి సమక్షంలో గణపురం మండలం నగరం పల్లి గ్రామని కీ చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె రవి ని రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి చందుపట్ల కీర్తి సత్యపా ల్ రెడ్డి కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానిచడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మంద మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవికిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజు జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య మండల నాయకులు సైండ్ల తిరుపతి మాదాసు మొగిలి పాల్గొన్నారు.

## కటాక్షపూర్ మత్తడి గుంతల్లో పడి ఇద్దరికీ గాయాలు



**ఆత్మకూరు, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువు జాతీయ రహదారికి అనుకొని ఉండగా మత్తడి లో భారీ గుంతలు పడడంతో మంగళవారం ఇద్దరు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి గుంతల్లో పడిపోవడంతో గాయాలు కాగా అక్కడే ఉన్న పోలీసులు స్థానిక వైద్యుడి వద్ద ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం పంపించినట్లు తెలిపారు.. గుంతలు భారీగా ఉండడంతో నెల రోజులుగా రహదారి పై వన్ వే చేయడంతో మత్తిడి వద్ద వాహనాలు గంటల సమయం వేచి ఉండాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదవ వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్కతుర్తి పోలీసులు గంజాయి వేట ఒకరి అరెస్టు మరొకరి కోసం గాలింపు

**ఎల్కతుర్తి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎస్బిఐ బ్యాంకు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న జలీస్ అహ్మద్ ఖాన్ (58) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను పరారీలో ఉన్న ఉదయ్ కిరణ్ చిన్నాతో కలిసి 250 గ్రాముల గంజాయి (సుమారు రూ: 6000 విలువ) తరలిస్తున్నట్లు హమ్మద్ ఖాన్ తెలిపారు ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్ర మంలో హెడ్ కానిస్టేబుల్ విట్టల్ రావు, కానిస్టేబుల్ బక్కయ్య, కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, రైటర్ రంజిత్ కుమార్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**-ఉనికి కోసమే బిఆర్ఎస్ పార్టీ బాకి కార్డు ప్రచారాలు**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 07:**
గణపురం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని డోకా మాటలు చెప్పింది కేసీఆర్ తెలంగాణలో తొలి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పి డోకా చేసింది కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని డోకా చేసింది బీ ఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని డోకా చేసింది బి ఆర్ఎస్ పార్టీతెలంగాణలో ఒక్క డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను డోఖ చేశారు 10సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేకుండా డోకా చేసింది కెసిఆర్ తెలంగాణ ఇస్తే ఎలాంటి అధికారం అనుభవించకుండా చేసింది రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటా అని చెప్పి డోకా చేసింది కేసీఆర్ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల చేసిన ఘనత మీది కెసిఆర్ అమరుల కుటుంబాలను ఉద్యమ కళాకారులను డోకా చేసింది మీరుమహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసింది మీరు బీసీ రిజర్వేషన్లను 34% నుండి 23%



దానికి పడగొట్టింది మీరు ధరణి పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి భూములను ఆక్రమణకు గురి చేశారు యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని డోకా చేసిన మీరు కాంగ్రెస్ పార్టీ గురించి తప్పుగా మాట్లాడడం కరెక్ట్ కాదని, రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రేపాక రాజేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**- దళిత నాయకులను అవమానించడం ద్వారా ఏ సందేశం ఇస్తున్నారు**

**- అడ్లూరి లక్ష్మణ్‌కి యావత్ మాదిగ సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి**

**- ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్**



**ఎల్కతుర్తి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ.మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే మంత్రి లక్ష్మణ్ కు మాదిగ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.. రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై దున్నపోతు అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆవేదన కలిగించాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అంటే యావత్ మాదిగ సామాజిక వర్గాన్ని అవమానించినట్టేననిగద్దలసుకుమార్తీవ్రంగావిమర్శించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో బహుజనులంతా ఏకమై పొన్నం ప్రభాకర్‌ను బీసీ బిడ్డ అంటూ గెలిపించారని మంత్రి అయ్యాక ఆయనలో దొరల పొకడలు మొదలయ్యాయని మండిపడ్డారు. ఒక దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను దూషించడం, అవమానకరమైన పదజాలంతో మాట్లాడడం మాదిగ వర్గం గౌరవానికి భంగం కలిగించే చర్యగా ఆయన పేర్కొన్నారు.ఎల్కతుర్తి జంక్షన్‌లో సెంట్రల్ లైట్స్ ను ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయకుండా వెళ్లిపోవడం, పొన్నం ప్రభాకర్ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసిందని సుకుమార్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అహంకారం మొదలైందా? దళిత నాయకులను అవమానించడం ద్వారా ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారు .అని ప్రశ్నించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే అడ్లూరి లక్ష్మణ్‌కి యావత్ మాదిగ సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ మాదిగ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు.సమాజంలో ఐక్యతను దెబ్బతీసే వ్యాఖ్యలు మంత్రికి తగవని, ప్రజల ఆశయాలను అవమానించే విధంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉండే దళిత బిడ్డలు ప్రజలే సమాధానం చెబుతారని గద్దల సుకుమార్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డురి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ చింతల పల్లె ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్దూరి శ్రీకాంత్ మాదిగ ఉపాధ్యక్షులు శనగరపు వంశీ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మారపాక చోక్కయ్య మాదిగ భవన నిర్మాణాల కార్మిక శాఖ మండల అధ్యక్షులు దళితరత్న రేణి కుంట్ల సాంబయ్య మాదిగ, చిలుముల రమేష్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్కెట్ అధికారుల నిర్లక్ష్యంతో దళిత కాలనీలకు ఇబ్బందులు

**ఆత్మకూరు, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**
ఓ ప్రైవేట్ మిల్లుకు చెందిన వడ్ల బస్తాలు మార్కెట్టు యార్డులో నిలువ చేశారు. ఈ నిలువ చేసిన వడ్లకు లక్క పురుగు పట్టింది. దీంతో మార్కెట్టు చుట్టూ పక్కల ఇండ్లలోకి పురుగు చేరటంతో చుట్టూ పక్కల దళితులు ఇబ్బందులు పడుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండలం గుడేప్పాడ్ లోని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ లో



నిల్వ ఉన్న ధాన్యం లో ఉన్న లక్క పురుగు తమ ఇండ్లలోకి వస్తుండడం, భోజనం, దుస్తుల్లో, ఇండ్లల్లో పూర్తిగా లక్క పురుగు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మంగళవారం కాలని వసూలు నిరసన వ్యక్తం చేశారు. మార్కెట్ సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్క పురుగు లేకుండా మందు పిచికారి చేయాలని, లేదంటే ధాన్యం బస్తాలు వేరే ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. బరుపట్ల నరసమ్మ, తిక్క విజయ, పరికి కిట్టు, గజ్జి రజిత తదితరులు ఉన్నారు.

## గుడుంబా పట్టివేత

**శాయంపేట అక్టోబర్ 7 ప్రజా జ్యోతి:**
ప్రభుత్వ నిషేధిత గుడుంబా ను పట్టుకున్న ఎస్ఐ పరమేశ్వర్,వారు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని సూర్యానాయక్ తండా గ్రామం లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బానోతు వసంత ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తన ఇంటికి



వెళ్లి చూడగా వారింట్లో గుడుంబా అమ్ముతూ కనిపించడంతో వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 18 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఎవరైనా గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా పొందాలి

**ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ అనంతరావు,**

**శాయంపేట అక్టోబర్ 7 ప్రజా జ్యోతి:**
ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా పొంది ఉండాలని ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ అనంతరావు అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో జన సురక్ష, మరియు ఆర్థిక అక్షరాస్యత, కార్యక్రమాన్ని వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మారేపల్లి క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరమని ప్రతి ఒక్కరూ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని అదేవిధంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన అటల్ పెన్షన్ యోజన పథకాల పైన అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కంప్లైంట్ చేయవచ్చని




తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మారపల్లి విజయ్ కుమార్, మారపల్లి రాజు,సుధాకర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు
- నామినేషన్ల స్వీకరణ కు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు
- స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), అక్టోబర్ -07:**
నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.మండలాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మీకు చేతనైతే పిఏసిఎస్ పై ఎంక్వయిరీ చేయండి




**శాయంపేట అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :** పిఏసిఎస్ లో 15 లక్షల అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్న క్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సవాల్ విసిరారు. ప్రభుత్వం మీదే కాబట్టి చేతనైతే దీనిపై ఎంక్వయిరీ చెయ్యండని ప్రశ్నించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ లక్ష 15 వేల కోట్ల కాళేశ్వరం అవినీతి జరిగిందంటున్నారు. అసలు ప్రాజెక్టు మొత్తం ఖర్చు 86,000 కోట్లు మాత్రమే, లక్ష 15 వేల కోట్ల అవినీతి అనడం విజ్ఞత లేకుండా మాట్లాడడమే అన్నారు. ఇప్పుడు కాళేశ్వరం మరమ్మతులకు టెండర్లు పిలుస్తున్నారు ఇన్ని రోజులు రైతులకు నీళ్లు ఇవ్వకుండా మొద్దు నిద్ర పోవడానికి కారణం ఏంటి అని ప్రశ్నించారు. కెసిఆర్ పై దృశప్రచారం చేసే ధ్యాస అభివృద్ధి చేయడంలో లేదు అన్నారు.రైతులకు యూరియా అందివ్వకుండా ఒక్క యూరియా బస్తా కోసం లైన్లో నిలబడుతూ, చెప్పులు పెడుతూ అవస్థలు పడుతుండే వారి అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకు అని మండిపడ్డారు. శాయంపేట మండలంలో గండ్ర దంపతులు గ్రామ గ్రామాన, మండల కేంద్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు, ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకున్నారు. ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు తీసుకొచ్చి శంకుస్థాపన చేసిన పనులను పూర్తి చేయకుండా వేసిన శిలాఫలకాలనే మళ్ళీ వేస్తూ కాలయాపన చేస్తూ రెండు సంవత్సరాలలో మీరు చేసిన అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు.స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయంతో, నిరాశా, నిస్పృహలతో మీరు చేసే ఆరోపణలు, చీటికిమాటికి ప్రెస్మీట్లు పెట్టి చేసే అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారు కావున ఇకనైనా ఇలాంటివి మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి,మారపెల్లి నందం, మారపెల్లి మోహన్,అరికెళ్ల ప్రసాద్ దైనంపల్లి సుమన్ , కుసుమ శరత్, వల్పదాసు చంద్రమౌళి,గడిపే విజయ్, కరుణ్ బాబు, రంగు మహేందర్, కృష్ణారెడ్డి, దైనంపల్లి సుమన్, కర్ణాకర్, ఎండీ పాషా, కుథాటి రమేష్, పాల్గొన్నారు.

## అంబాల ఘటనలో అనుమానాలు

- దొంగల ముఠా హల్చల్ వార్తలపై ఖండించిన కమలాపూర్ సిఐ హరికృష్ణ
- కుటుంబ తగాదాలే కారణమని నిర్ధారించిన పోలీసులు..!
- అబద్ధపు వీడియో చిత్రీకరించిన మహిళ..!
- ప్రజలు భయభ్రాంతులకు గురి కావొద్దు.. సిఐ హరికృష్ణ



**కమలాపూర్ అక్టోబర్ 7 ప్రజాజ్యోతి:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో మంగళవారం ఆటోలో గుర్తుతెలియని మహిళలు ముఠాగా ఏర్పడి గ్రామంలో మహిళల మెడలో పుస్తెలతాడులు దొంగలించారని వీడియో వైరల్ కావడంతో మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంబాల గ్రామానికి చెందిన బండవరం అనిత ఇంట్లో ఉండగా ఆటో నుండి పది మంది మహిళలు ఒక్కసారిగా ఇంట్లో కూర్చొని అనిత పై దాడి చేసి మూడు తులాల పుస్తెలతాడు అపహరించుకుని వెళ్లినట్లు వీడియోలో తెలిపింది. పక్కనే ఉన్న నూర్జాన్ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఆమెపై కూడా దాడి చేసి బంగారం అపహరించినట్లు తెలిపింది. ఇది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మండలం భయభ్రాంతులకు గురైంది.

**కమలాపూర్ సిఐ హరికృష్ణ వివరణ :** అంబాల గ్రామంలో జరిగిన ఘటనపై సిఐ హరికృష్ణ కీలక అంశాలు వెల్లడించారు. గ్రామంలో జరిగిన ఘటన దొంగతనానికి పాల్పడింది కాదని అనిత కుటుంబ సభ్యుల మధ్య తగాదా ఏర్పడడంతో కొంతమంది మహిళలు అక్కడికి వచ్చి అనిత తో గొడవకు దిగారని ఈ ఘర్షణలో జరిగిన విషయాన్ని కావాలనే కొందరు దొంగతనంగా చిత్రీకరించారని తెలిపారు.అవాస్తవాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చర్యలు చేపడతామని హెచ్చరించారు.